మల్యాల: పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

పెగడపల్లి: మండల కేంద్రంలో...

కొడిమ్యాల: మండల కేంద్రంలో...

అరెస్టు అప్రజాస్వామికం

కథలాపూర్: మండల కేంద్రంలో...

- ఖండించిన బీఆర్ఎస్ శ్రేణులు
- సీఎం వేములవాడ పర్యటన నేపథ్యంలో ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు

కోరుట్ల/మల్యాల/పెగడపల్లి/మల్లాపూర్/కొడిమ్యాల/రాయికల్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం/మేడిపల్లి, నవంబర్ 20: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వేములవాడ పర్యటన నేపథ్యంలో మల్యాల మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను బుధవారం ఎస్ఐ నరేశ్‌కుమార్ ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, సీఎం పర్యటన నేపథ్యంలో తమను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ప్రజాపాలన పేరిట సంబురాలు నిర్వహించడం కాదని, ఆరు గ్యారంటీలతో పాటు ప్రజలకు ఇచ్చిన 420 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, గొడుగు కుమారస్వామి, తిరుపతి, బీఆర్ఎస్ శ్రేణులు జనగం శ్రీనివాస్, గడ్డం రాజేశం, నలువాల బుచ్చయ్య, గడ్డం మల్లారెడ్డి, రౌతు రవివర్మ, ఎడిపల్లి అశోక్ ఉన్నారు. అలాగే, కోరుట్ల పట్టణంలో బీఆర్ఎస్ మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీమ్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మాజీ సర్పంచులు కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అంజయ్య, నాయకులు ముత్తయ్య, నర్సయ్య, రాజనర్సయ్య, గోపాల్, అతిక్, రవిని పోలీసులు అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు. పెగడపల్లి మండలంలో ఎస్ఐ రవికిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, పెగడపల్లి, ఆరవల్లి మాజీ సర్పంచులు మేర్గు శ్రీనివాస్, ఉప్పలంచ లక్ష్మణ్, నాయకులు చిందం పరంధాములు, శ్రీనివాస్‌గౌడ్, ముద్దం మల్లేశం, వెల్మ సత్యనారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, పెంటల శ్రీనివాస్, మడిగెల మనోహర్‌ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మల్లాపూర్‌లో మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మైదాస్ శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కథలాపూర్ మండలంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు బొడ్డు బాలు, వర్ధినేని నాగేశ్వర్ రావు, నాంపెల్లి లింబాద్రి, గుండారపు గంగాధర్, కల్లెడ శంకర్, బీజేపీ నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, మల్యాల మారుతి, పిడుగు ఆనందరెడ్డి, గడ్డం జీవన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. రాయికల్ మండలంలో బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు బర్కం మల్లేశ్ యాదవ్, ఎలిగేటి అనిల్, నాయకులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కొడిమ్యాలలో బీఆర్ఎస్, బీజేపీ తాజా మాజీ సర్పంచులు, నాయకులను పోలీసులు అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు. మేడిపల్లి మండలంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, మాజీ సర్పంచులు కాచర్ల సురేశ్, ద్యావనపల్లి అభిలాష్, కాటిపల్లి జగన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మకిలి దాస్, బీజేపీ మండలాధ్యక్షుడు ముంజ శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి, నాయకులు ఎస్ఎన్‌రెడ్డి, నర్సయ్య, ధర్మారెడ్డి, హన్మాండ్లు, రమేశ్‌ను ఎస్ఐ శ్యామ్ రాజ్ అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు. ఇబ్రహీంపట్నంలో రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మైనార్టీ మండలాధ్యక్షుడు మహ్మద్ యాసీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

సారంగాపూర్: ధాన్యం కొనుగోళ్ల వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

- కలెక్టర్ సత్యప్రసాద్
- సారంగాపూర్ మండలంలో కొనుగోలు కేంద్రాల పరిశీలన

సారంగాపూర్, నవంబర్ 20: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండలంలోని కోనాపూర్, లక్ష్మీదేవిపల్లి, రేచపల్లి, సారంగాపూర్, పోతారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యం, కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాలు, తప్ప లేకుండా ధాన్యం శుభ్రం చేయాలని, నాణ్యతా ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. రైతుల, ధాన్యం కొనుగోళ్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఎస్‌వో జితేందర్ రెడ్డి, తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, నాయబ్ తహసీల్దార్ లాస్యశ్రీ, ఆర్ఐ భాస్కర్ రావు, ఏఈవో వెంకటేశ్, సివిల్ సప్లయ్, ఇతర శాఖల అధికారులు, సెంటర్ల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

జగిత్యాల రూరల్, నవంబర్ 20: మండలంలోని కల్లెడ నుంచి లక్ష్మీపూర్, గుత్రాజ్‌పల్లి వరకు రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రిడ్జి, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొమిరెడ్డి జ్యోతిదేవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్‌రెడ్డి

కొమిరెడ్డి జ్యోతిదేవికి ఘన నివాళి

మెట్‌పల్లి, నవంబర్ 20: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల శివారులోని వీఆర్ఎం గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే, న్యాయవాది కొమిరెడ్డి జ్యోతిదేవి (జ్యోతక్క) ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. జ్యోతిదేవి చిత్రపటం వద్ద రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్ రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేణుగోపాల్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమా,మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి అరుణ్‌కుమార్, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, తదితరులు పూలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


జ్యోతిదేవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

మెట్‌పల్లి, నవంబర్ 20: విద్యార్థి దశ నుంచి చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని మినీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడలు మానసికోల్లాసం, శారీరక దృఢత్వంతో పాటు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలుపు కోసం సాధన చేయాలని సూచించారు. ఈ పోటీల్లో 980 మంది క్రీడాకారులు పాల్గొనగా ప్రతిభ కనబర్చిన 25 మందిని వచ్చే నెల ఒకటిన మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. నితిన్ స్మారక మెమోరియల్ ట్రస్టు తరపున క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు డా.ఆనంద్‌బాబు, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గజెల్లి రాందాస్, వ్యాయామ ఉపాధ్యాయులు కొమురయ్య, ఆల్‌రౌండర్ గంగాధర్, శంకర్, కార్తీక్, అశోక్, ప్రశాంత్, రవళి, మధులిత తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత

పిల్లల్లో భక్తిభావం పెంపొందించాలి

భక్తులకు ఉపదేశాన్నిస్తున్న విద్యారణ్య భారతీ స్వామి

మారుతీనగర్, నవంబర్ 20: చిన్నప్పటి నుంచే పిల్లల్లో భక్తిభావం పెంపొందించాలని జగద్గురు శంకరాచార్య విద్యారణ్య భారతీ స్వామి భక్తులకు ఉపదేశించారు. పట్టణంలోని శివ భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణ పనులకు బుధవారం ఆయన ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగద్గురు శంకరాచార్య విద్యారణ్య భారతీ స్వామి భక్తులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రతి హిందువు నుదుటిన కుంకుమ పెట్టుకోవాలని, సనాతన ధర్మాన్ని పాటించాలన్నారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. కాగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరయ్యారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, పద్మశాలీ సంఘం సభ్యులు, వేదపండితులు పాల్గొన్నారు.

గొల్లపల్లి కళాశాలలో మెడిటేషన్ తరగతులు

గొల్లపల్లి, నవంబర్ 20: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మెడిటేషన్ తగతులు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగు మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ సంస్థ ప్రతినిధి మంచాల కృష్ణ మాట్లాడుతూ, ధ్యానం మానసిక దృఢత్వాన్ని, జ్ఞాపకశక్తిని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కర్రె సంతోష్ కుమార్, అధ్యాపకులు లక్ష్మణ్, తిరుపతి, బాలరాజు, ప్రసాద్, శ్రీనివాస్, రాంప్రసాద్, రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన పద్మశాలీ సేవా సంఘం సభ్యులు

ఎమ్మెల్సీ రమణతో పద్మశాలీ సేవా సంఘం ప్రతినిధులు

జగిత్యాల, నవంబర్ 20: జగిత్యాలలో ఎమ్మెల్సీ ఎల్ రమణను పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు బోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇక్కడ పద్మశాలీ సంఘం సభ్యులు వొల్లాల గంగాధర్, ఎల్ శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, కొప్పు శ్యామ్, తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల, నవంబర్ 20: జిల్లా కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన షేక్ జావీద్ భార్య ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ ఎల్ రమణ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు సతీశ్, తయ్యాబ్ అలీ తదితరులున్నారు.

విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల టవర్ సర్కిల్, నవంబర్ 20: జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థులకు వివిధ అంశాల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో స్థానిక నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు సాధించారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్, అధ్యాపకులు అభినందించారు

సీఎంను కలిసిన సింగిల్ విండో చైర్మన్


రేవంత్‌రెడ్డికి మొక్క అందజేస్తున్న రాజనర్సింగరావు

కొడిమ్యాల, నవంబర్ 20: కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు బుధవారం వేములవాడలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, మొక్క అందజేశారు. మండలంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

వివాహ వేడుకకు చల్మెడ హాజరు

వధూవరులతో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

మేడిపల్లి, నవంబర్ 20: మేడిపల్లి మండలం కాచారం గ్రామానికి చెందిన యాల్ల సాయిరెడ్డి-లక్ష్మి దంపతుల కుమారుడు సాగర్‌రెడ్డి వివాహం అదే గ్రామానికి చెందిన ఉశకోల రాజన్న-గంగాజమున దంపతుల కూతురు నిక్షితతో బుధవారం మండల కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కాచర్ల సురేశ్, మాజీ ఎంపీటీసీ రమ్య, అజీత్‌రావు, తదితరులున్నారు.

బీజేపీ కార్యకర్తపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

జగిత్యాల రూరల్, నవంబర్ 20: జగిత్యాల రూరల్ మండలంతిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త దుబ్బాక రమేశ్ బుధవారం ఉదయం మోతె బైపాస్ రోడ్డుపై వాకింగ్ చేస్తుండగా నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి మాస్కులు ధరించి కత్తులు, పారలతో దాడి చేశారు. గాయపడిన రమేశ్‌ను స్థానికులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నాడు. ఘటనా స్థలాన్ని జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్ఐ సదాకర్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

బీటులో దినుసుల కొనుగోళ్లు

జగిత్యాల టౌన్, నవంబర్ 20: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మక్కలకు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 2000, గరిష్ఠ ధర రూ. 2385 చొప్పున పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంటీయూ 1010 రకం వరి ధాన్యం రూ. 1905-2175, బీపీటీ రూ. 2221-2221, హెచ్ఎంటీ రూ. 2250-2450, జేఎస్ఆర్ రూ. 2150-2750 చొప్పున పలికినట్లు వివరించారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

రాయికల్, నవంబర్ 20: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ లత నిర్వాహకులకు సూచించారు. మండలంలోని కిష్టంపేట్, అయోధ్య, భూపతిపూర్, వడ్డెలింగాపూర్, చింతలూర్, బోర్నపల్లి, రాయికల్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆమె పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ తహసీల్దార్ ఎండీ ఖయ్యూమ్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ధర్మపురి, నవంబర్ 20: కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్ రైతులకు సూచించారు. తిమ్మాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో రాయపట్నం, తిమ్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు సాయిని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

జగిత్యాల, నవంబర్ 20: జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్‌లో గల అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల విద్యార్థులు ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి కాంస్య పతకాలు సాధించారు. కాగా, పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. బాస్కెట్‌బాల్ క్రీడకు చాలా విశిష్టత ఉన్నదని, టీమ్ స్పిరిట్ తెలుసుకోగలుగుతామని చెప్పారు. విద్యార్థులు స్వరలి, అన్వితకు పుష్పగుచ్ఛాలు అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గొల్లపల్లి, నవంబర్ 20: గొల్లపల్లి మోడల్ స్కూల్లో పీజీటీ ఇంగ్లిష్ బోధించడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుంకరి రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ పూర్తయిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, సర్టిఫికెట్స్ జిరాక్స్ ప్రతులతో ఈనెల 23న పాఠశాలలో నిర్వహించే డెమో, ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు

కోరుట్ల రూరల్, నవంబర్ 20: మండలంలోని జోగన్‌పల్లి గ్రామంలో బుధవారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని మురుగు కాలువలను శుభ్రం చేసి, పిచ్చిమొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని డంప్ యార్డుకు తరలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి హకీం, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

గంభీర్‌పూర్‌కు బస్సులు నడపాలని వినతి

కోరుట్ల/కథలాపూర్, నవంబర్ 20: కోరుట్ల నుంచి గతంలో నడిపిన మాదిరిగానే రెండు బస్సులు నడపాలని కోరుతూ కథలాపూర్ మండలం గంభీర్‌పూర్ గ్రామస్తులు బుధవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో గంభీర్‌పూర్ నుంచి కోరుట్లకు రెండు బస్సులు నిరంతరం నడిచేవన్నారు. ఇప్పుడు ఒకే బస్సు నడపడంతో విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా రెండు బస్సులు నడపాలని డీఎంకు విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు జలంధర్, మహేశ్, రాజేశ్, తదితరులున్నారు.

జిల్లా స్థాయి భగవద్గీత పఠన పోటీలు

కోరుట్ల, నవంబర్ 20: పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గీతా జయంతిని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 29న జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా టీటీడీ కార్యక్రమ నిర్వాహకుడు కృష్ణమూర్తి, జిల్లా కన్వీనర్ మంచాల జగన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భగవద్గీత ఆత్మ సమయమ యోగం ఆరో, 18 అధ్యాయాలు పూర్తిగా వచ్చిన వారికి పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు సెల్ నంబర్ 98851 76157, 94417 90725లో సంప్రదించాలని కోరారు.

రంగాపూర్‌లో లారీ బోల్తా

మేడిపల్లి, నవంబర్ 20: కల్వకోట గ్రామ శివారులో వల్లంపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం బస్తాలను లారీ (ఏపీ 16 టీఎక్స్ 0707)లో లోడ్ చేసుకొని రంగాపూర్ మీదుగా వెంకటాపూర్ వాసవీ రైస్ మిల్లుకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు బోల్తా పడింది. లారీలోని వరి ధాన్యం బస్తాలు రోడ్డుపై పడ్డాయి. డ్రైవర్‌తో పాటు లారీలో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. వల్లంపల్లి సహకార సంఘ సీఈవో తొర్తి గోపి ఘటనా స్థలానికి వెళ్లి ప్రమాద విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపి, వేరే లారీని తెప్పించి ధాన్యం బస్తాలను లోడ్ చేసి పంపించాడు. ఇందుకు సహకరించిన జేసీ, డీసీవో, తహసీల్దార్, ఆర్ఐకి సీఈవో గోపి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

కథలాపూర్, నవంబర్ 20: మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో బుధవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మంచిగా పాఠాలు బోధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అర్జున్, ఉపాధ్యాయులు వెంకటేశం, శశిధర్, ధరందీప్, లక్ష్మి, నీలిమ, రాజ్యలక్ష్మి, అశోక్, సుమన్, రామకృష్ణ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సారంగాపూర్, నవంబర్ 20: మండలంలోని పెంబట్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను బుధవారం ఎమ్మెల్సీ ఎల్ రమణ పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, ప్యాక్స్ మాజీ చైర్మన్ సాగి సత్యం రావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు గట్టు సతీశ్, మండలాధ్యక్షుడు తేలు రాజు, ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, నాయకుడు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మల్లాపూర్, నవంబర్ 20: గ్రామాల్లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆయన సభకు సంబంధించిన పోస్టర్లు, జెండాలను కుల సంఘాల నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ, గ్రామగ్రామాన దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతో పాటు జెండాలను ఆవిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సారుగు రమేశ్, పల్లి మధు, రవి, నరేశ్, పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చవద్దు

పెగడపల్లి, నవంబర్ 20: వరి కొయ్యలను కాల్చవద్దని ఎంఏవో శ్రీకాంత్ రైతులకు సూచించారు. ఆరెవెల్లి, మద్దులపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఏవో మాట్లాడుతూ, వరి కొయ్యలను కాల్చడం ద్వారా కలిగే అనర్థాలను వివరించారు. ఇక్కడ ఏఈవో పవన్, తదితరులున్నారు.

ఘనంగా అంతర్జాతీయ పిల్లల దినోత్సవం

జగిత్యాల టౌన్, నవంబర్ 20: జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ పిల్లల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ మాట్లాడుతూ, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సురేందర్, ఎన్‌సీసీ అధికారి రాజు, సాయి, మధుకర్, గోవర్ధన్, శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

రాయికల్, నవంబర్ 20: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో బింగి చిరంజీవి సూచించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపతిపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మ, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, ఉపాధ్యాయులు మారుతి, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 20: మేడిపల్లి గ్రామంలో కరీంనగర్‌లోని మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరంలో 200 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో తదితర పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. వైద్యుడు విజయ్, దవాఖాన హెడ్ కిరణ్, మాజీ సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, ఇండియన్ యూత్ సభ్యులు, దవాఖాన మార్కెటింగ్ మేనేజర్ కరుణాకర్, చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూటేషన్ పెన్షన్‌పై హైకోర్టు ఉత్తర్వులు

జగిత్యాల నవంబర్ 20: కమ్యూటేషన్ వాల్యు పెన్షన్ రికవరీ పెన్షనర్లందరికీ నిలుపుదల చేయాలని బుధవారం హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం 11 సంవత్సరాల మూడు నెలలు రిటైర్మెంట్ సర్వీసు ఉన్న వారందరికీ వర్తిస్తాయని పేర్కొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

కొడిమ్యాల, నవంబర్ 20: మండలంలోని పూడూర్ శివారులో గల ఎల్లమ్మ ఆలయ ఆవరణలో పుట్ట మన్ను గుట్టబోరు వద్ద బుధవారం మధ్యాహ్నం కుళ్లిపోయిన స్థితిలో ఉన్న వ్యక్తి మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి (40) పూడూర్ శివారులోని పుట్టమన్ను గుట్ట వద్ద పత్తి చేనులో మృతిచెంది ఉన్నాడు. మృతదేహం కుళ్లిపోయినట్లు తెలిపారు. మల్యాల సర్కిల్ సీఐ నీలం రవి, కొడిమ్యాల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అర్జ రాజు, పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం ఉన్న పరిసరాల్లో గలాట జరిగినట్లు గుర్తించారు. మృతుడికి సంబంధించిన ద్విచక్ర వాహనం గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ ఆవరణలో నిలిపి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. హత్య లేదా ఆత్మహత్యనా అనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలి

సారంగాపూర్, నవంబర్ 20: వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ సూచించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాల్లోని ఆరోగ్య కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీలు చేపట్టారు. ఆరోగ్య కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రోగ్రామ్ అధికారి శ్రీనివాస్, వైద్యాధికారి శివకుమారి, సీహెచ్‌వో కుద్దుస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.